# 126. త్యాగం

ఓ శిష్యుడు తన గురువుని ఇంటికి భోజనానికి పిలిచాడు. భోజనం చేస్తూండగా అతను తన గురువుని కోరాడు.

"నేను బ్రహ్మననే జ్ఞానం నాకు కావాలని వుంది. అందుకు నాకు సహాయం చేయండి."

"అలాగే. కాని ఆ దారి చాలా కష్టమైంది. నీకు ప్రియమైనదంతా త్యాగం చేయాల్సి వుంటుంది." హెచ్చరించాడు గురువు.

"అలాగే స్వామి." ఒప్పుకున్నాడు శిష్యుడు.

ఆ సమయంలో గురువు చేతిలోని ఖరీదైన పింగాణి పాత్ర నేల మీద పడి ముక్కలైంది.

"అయ్యో!" బాధగా చెప్పాడు శిష్యుడు.

"చిన్న పాత్రే దూరం అవడాన్ని భరించలేని నువ్వు ఇంక నీకు ప్రియమైన పెద్దవి ఎలా త్యజించగలవు?" గురువు లేచి వెళ్ళిపోయాడు.

*-: ఓం లోకాః సమస్తాః సుఖినో భవంతు :-*

*ఓం శాంతి శాంతి శాంతిః*

* * * * *

**మీకు ఈ పుస్తకంలోని కథలు నచ్చాయా?**

ఐతే మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన ఈ కింది పరమార్ధ కథా సంపుటాలని కూడా చదవండి.

ఆధ్యాత్మిక చిన్న కథలు.....................వెల రూ. 60-00

తాత్త్విక కథలు .........................వెల రూ. 70-00

**ప్రచురణ**

**లిపి పబ్లికేషన్స్**, గాంధీ నగర్, హైద్రాబాద్ 500 080